


ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి నల్గొండ జిల్లా

సోమవారం 27-07-2026 | పేజీలు :08


## ఎన్యుమరేషన్ ఫామ్ పై అవగాహన

**శాలిగౌరారం, జూలై 26 (విజన్ ఆంధ్ర):**



శాలిగౌరారం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు తోట వినోద్ కుమార్ ఆధ్వర్యంలో చిత్త లూరు గ్రామంలో ఎన్యుమరేషన్ ఫామ్స్ నింపే కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, (సర్ )సూర్యాపేట జిల్లా కన్వీనర్ కడియం రామచంద్రయ్య బీఎల ఏ-2 ప్రతినిధులు సుంకరి అం తయ్య, గిరగాని అనితతో కలిసి ఎన్యుమరేషన్ ఫామ్స్ నింపి గ్రామస్థులకు వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ తుక్కాని మన్మథరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మద్దిరాల మండల అధ్యక్షుడు వడ్డాణం కిరణ్, తుల వెంకటేశ్వర్లు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు వేముల ఆంజనేయులు, మండల కార్యదర్శి రూపని కృష్ణ, ఉడుగు రమేష్ పాల్గొన్నారు.

## యాదాద్రి ఆలయంలో భక్తుల రద్దీ

**యాదగిరిగుట్ట, జూలై 26 (విజన్ఆంధ్ర)**



పంచనారసింహులు కొలువుదీరిన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం ఆదివారం భక్తజన సందోహంతో కళకళలాడింది. సెలవు రోజు కావడంతో తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. ఉదయం నుంచే ఆలయ క్యూలైన్లు భక్తులతో నిండిపోగా, ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తుల రద్దీతో మాడవీధులు, కళ్యాణకట్ట, వ్రత మండపం, లక్ష్మీ పుష్కరిణి, వాహనాల పార్కింగ్ ప్రాంగణం, ఘాట్ రోడ్డు ప్రాంతాలు కిటకిటలాడాయి. ధర్మ దర్శనానికి సుమారు రెండున్నర గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి గంటన్నర సమయం పట్టింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు శ్రీలక్ష్మీనరసింహస్వామితో పాటు హరిహరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండకింద లక్ష్మీ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి సంకల్పాలు చేపట్టారు. పలువురు తలనీలాలు సమర్పించగా, మరికొందరు శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి దర్శనాలను సజావుగా నిర్వహించారు.

## చెర్వుగట్టు అగ్నిప్రమాదం..భారీ ఆస్తి నష్టం





### -రోడ్డున పడ్డ దుకాణదారులు
### -తక్షణ సాయం రూ.20వేలు
### - ఘటన స్థలాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్

**నార్కట్ పల్లి, జులై 26(విజన్ ఆంధ్ర ):**

నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలో రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పలు దుకాణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామ సర్పంచ్ ద్వారా సమాచారం అందుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదంలో నష్టపోయిన దుకాణదారులతో మాట్లాడి వారి ఆస్థి నష్టం వివరాలు అడిగి తెలుసుకొని చిన్న చిన్న దుకాణాలు నడుపుకొనే 20 పైగా షాప్ లు పూర్తిగా దగ్నం అవ్వటంతో వారికి ఒక్కొక్కరికి తక్షణ సహాయం క్రింద 20,000 రూపాయలు గౌరవ ఎమ్మెల్యే వారికి అందించటమే కాకుండా జరిగిన నష్టంపై ప్రభుత్వం తరఫున అందించాల్సిన సహాయ సహకారాల విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయ పరిసర ప్రాంతాల్లో అగ్నిమాపక భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, విద్యుత్ వ్యవస్థను పూర్తిగా పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నేతగాని కృష్ణ, చెర్వుగట్టు దేవస్థాన పాలకమండలి చైర్మన్ వారాల రమేష్, సీఐ సురేష్, ఎస్ ఐ విష్ణు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమరశీల పోరాటాల ఫలితమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా



**నల్లగొండ జూలై 26(విజన్ ఆంధ్ర):**

నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థి, యువజన సంఘాల సమరశీల పోరాటాల ఫలితమేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేపర్ లీకేజీలతో 22 మంది విద్యార్థుల మృతికి కేంద్రమే బాధ్యత వహించి ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, ఆందోళనకారులపై కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎల్-నినోతో రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, ప్రభుత్వం వెంటనే కరువు అంచనాలు వేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ వైద్యశాలలు, పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవని, తాగునీటి కోసం కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి ఎఎంఆర్పి, నాగార్జున సాగర్ కాలువలకు నీటి విడుదలకు ఒత్తిడి తేవాలని, నల్లగొండ జిల్లాలో సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, ప్రజా సమస్యలు విస్మరిస్తే సమరశీల పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, డబ్బికార్ మల్లేశం, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభా వతి, చిన్నపాక లక్ష్మీనారాయణ, వి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రామన్నపేటలో భారీగా కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ పట్టివేత

### కీసరలోని కల్తీ తయారీ కేంద్రంపై పోలీసుల మెరుపు దాడి
### ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి తయారీ కేంద్రం సీజ్
### ప్రజల ఆరోగ్యంతో ఆటలాడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు....
### సీఐ ఎం. రవి,ఎస్ఐ జి.సతీష్ హెచ్చరిక

**రామన్నపేట:జులై (విజన్ ఆంధ్ర )**

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్తీ రాయుళ్ల పాలిట రామన్నపేట పోలీసులు సింహస్వప్నంగా మారారు. చాకచక్యంగా వ్యవహరించి, అత్యంత సమర్థవంతమైన వ్యూహంతో భారీ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ముఠా గుట్టునురట్టు చేశారు. కేవలం వాహనాల తనిఖీల్లో లభించిన ఒక చిన్న అనుమానాస్పద ఆధారాన్ని పట్టుకుని, తీగ లాగితే డొంకంతా కదిలినట్లు ఏకంగా కీసరలోని ప్రధాన కల్తీ తయారీ కేంద్రాన్నే సీజ్ చేసి పోలీసు శాఖ తమ సమర్థతను మరోసారి చాటుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు, చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి పర్యవేక్షణలోరామన్నపేట సీఐఎం. రవి,ఎస్సై జి. సతీష్, సిబ్బంది రామన్నపేట పట్టణంలోని సెంటర్‌లో నిశితంగా వాహన తనిఖీలు చేపట్టారు. పోలీసుల నిఘా కళ్లకు చిక్కకుండా అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక వ్యాన్‌ను వారు సమర్థవంతంగా నిలిపి తనిఖీ చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న భారీ అల్లం పేస్ట్ డబ్బాలను పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించడంతో, ఈ కల్తీ ముఠా మూలాలు కీసరలోని ఒక సీక్రెట్ యూనిట్‌లో ఉన్నట్లు బయటపడింది. కీలక సమాచారం లభించిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా అప్రమత్తమైన రామన్నపేట పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి కీసరలోని కల్తీ కేంద్రంపై మెరుపు దాడి చేశారు. ప్రమాదకర రసాయనాలతో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న ఈ కేంద్రాన్ని చూసి అధికారులు సైతం దిగ్భ్రాంతి చెందారు. అక్కడ లభ్యమైన కల్తీ ముడి పదార్థాలు, యంత్రాలు, నిల్వ ఉంచిన ఉత్పత్తులను పోలీసులు స్వాధీనం చేసుకుని ఆ సెంటర్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా రామన్నపేట సీఐ ఎం. రవి మాట్లాడుతూ ప్రజారోగ్యానికి హాని కలిగించేలా కల్తీ ఆహార , (మిగతావార్త 2వ పేజీలో )

## కోక్య నాయక్ తండా గ్రామాన్నిదర్శవంతంగా తీర్చుదిద్దుతా...

**తిరుమలగిరి, జులై 26 (విజన్ ఆంధ్ర)**



తిరుమలగిరి మండలం కోక్య నాయక్ తండా స్వలాభం కోసం కాదు సొంత గ్రామ అభి వృద్ధి లక్ష్యం ధ్యేయంగా పనిచేస్తున్న సర్పంచ్ గుగులోతు ప్రేమ్ ప్రసాద్ ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కోక్య నాయక్ తండా గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శవంతంగా తీర్చు దిద్దుతానని అన్నారు. కాంగ్రెస్ హాయంలోనే మన గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నిరుపేద కుటుంబాలకు ఇల్లు లేని వారికి 65 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి ప్రస్తుతం నిర్మాణాలు చేపడుతున్నారు, ప్రస్తుతం రేషన్ కార్డులు లేనివారికి నూతన రేషన్ కార్డులు మంజూరు, కొత్తగా పెళ్ల యిన జంటలకు కళ్యాణలక్ష్మి, వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు ఆసరా పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని వారు అన్నారు. గత పరిపాలనలో 2014 నూతన తెలంగాణ రాష్ట్రం ఆర్భవించిన తర్వాత తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన అనంతరం నూతన గ్రామ సర్పంచ్ గా గుగులోతు ప్రేమ్ ప్రసాద్ తల్లి తారమ్మ బరిలో నిలబడి 160 ఓట్ల మెజార్టీతో గెలిపిందారు వారి హయాంలో 55 లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మాణం ఎనర్జీఎస్ నిధులతో 20 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లు నిర్మాణం గ్రామ పంచాయతీకి తన సొంత భూమిలో వాటర్ ట్యాంక్ నిర్మించి రెండు బోర్లు వేపించి మంచినీటి వసతి కల్పించారు. ఎన్నికల హామీ ఏకగ్రీవంగా ఎన్నిక లో తన తల్లి బాటలో కొడుకు నడవాలి అనే ఉద్దేశంతో కోకియ నాయక్ తండాకు తన వంతు సహాయం చేయాలి ప్రజలకు తోడుగా ఉంటూ పేద ప్రజలకు భరోసాగా నిలుస్తానని కోకియా తండా చక్రు తండా లౌక్య తండా ఈదుల బోడ తండా దేవ తండా గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటానని తల్లి బాటలో కొడుకు నడవాలని సర్పంచ్ ఎన్నికల సమయంలో కోక్య నాయక్ తండా నుండి 15 మంది నామినేషన్ వేయగా స్వచ్ఛందంగా 14 మంది ఉప సవరించుకొని గుగులోతు ప్రేమ్ ప్రసాద్ కు పట్టం కట్టారు. సర్పంచిగా గెలిచిన ఆరు నెలల లోపే 10 లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మాణం 10 లక్షల రూపాయలతో డ్రైనేజీ కాలువల నిర్మాణం ప్రైవేటు పాఠశాలకు విద్యార్థులను చేర్పించవద్దని ప్రైవేటు పాఠశాలకు పంపిచోద్దని గ్రామ సభలో తీర్మానం చేసి తన కొడుకును ప్రభుత్వ పాఠశాలలో చేర్పించిన సర్పంచ్ ప్రైమరీ పాఠశాలకు అంగన్వాడి సెంటర్ కు సొంత నిధులతో రెండు లక్షల రూపాయలతో ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు విద్యుత్ సమస్యలు తీర్చారు పల్లె ప్రకృతి వనంలో పరిశుభ్రతతో ప్రతి ఒక్క మొక్క పెరగాలని ఉద్దేశంతో పరిశుభ్రత మహాభాగ్యం అంటూ పల్లె ప్రకృతి వనాన్ని అందంగా తీర్చిదిద్దారు గ్రామంలో మంచినీటి వసతి కల్పించాలని ఉద్దేశంతో ఉచితంగా గ్రామ ప్రజలకు మంచినీటి వసతి కల్పించారు. ఎమ్మెల్యే సహకారం తమ గ్రామానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే మందుల సామేలను ఆరు లక్షల రూపాయలతో మంగ్య తండ కోకియా నాయక్ తండాకు లింకు రోడ్డులో మంజూరుకై మరియు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్లకు లకు దారి కొరకు మొరం పోయిట సిసి రోడ్డు నిర్మాణం కై పది లక్షల రూపాయలు ఎన్జీఆర్ఎస్ నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరు ఎస్టి కమ్యూనిటీ హాల్ హెల్త్ కేంద్రం మహిళ సంఘాల భవనం కై ఎమ్మెల్యే సామేలుకు గ్రామ అభివృద్ధి కొరకై కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే గ్రామానికి గ్రామ అభివృద్ధికి మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. తనకు ఎలాంటి సొంత లాభం లేకుండా సూర్యాపేట జిల్లాలోనికోక్య నాయక్ తండా గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు.

## నూతన సీఎస్సీ సెంటర్ ని ప్రారంబించిన గోలి పింగల్ రెడ్డి



**బీబీనగర్, జులై 26 (విజన్ ఆంధ్ర):** బీబీనగర్ మండల కేంద్రంలో గల బ్రాహ్మణపల్లి రోడ్డులో నూతన సీఎస్సీ సెంటర్ ( కామన్ సర్వీస్ సెంటర్) ,సహస్ర డిజిటల్ అండ్ స్టేషనరీ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా విచ్చేసి న కాంగ్రెస్ పార్టి రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ గోలి నరసింహా రెడ్డి ,కట్ట రాజేంద్ర ప్రసాద్, కట్ట నరేష్ , చంద్రగిరి, నరేష్,9 వార్డు సభ్యులు కట్ట వినోద్ వెంకటరమణ, సునీల్, ధారా విజయ్, పార్ష మణికంఠ, కట్ట అనిల్, కాలనివాసులు తదితరులు పాల్గోన్నారు.

## అమృత్ 2.0 పనులపై ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమీక్ష

**మిర్యాలగూడ: జూలై 26 (విజన్ ఆంధ్ర)**



అమృత్ 2.0 పథకం కింద 24 గంటల తాగునీటి సరఫరా లక్ష్యంగా చేపడు తున్న పనులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పరిశీలించారుపెద్ద దేవుల పల్లి వద్ద నూతన పంప్‌హౌస్, పైప్‌లైన్ నిర్మాణ పనులతో పాటు పట్టణంలోని 12 ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకుల పనుల పురోగతిని సమీక్షించారు. పనులను నాణ్యతతో, గడువులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్‌సీ వెంకటేశ్వర్లు, ఇతర శాఖల అధికారులు, కాంట్రాక్టర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సామేగాని తండాలో ఘనంగా తీజ్ వేడుకలు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

**మిర్యాలుగూడ, జూలై 26 విజన్ ఆంధ్ర:**



మిర్యాలగూడమండలం సామేగాని తండా గ్రామంలో నిర్వహించిన తీజ్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొని గిరిజన మహిళలకు, గ్రామ ప్రజల , పెద్దలు, యువతతో ఆత్మీయంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలతో ఉన్న అనుబంధమే తనకు అతిపెద్ద బలమని పేర్కొన్నారు. గిరిజన సంప్రదాయాలు, సంస్కృతికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని భాస్కర్ రావు అన్నారు. గిరిజన మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ పండుగ వారి ఆచారాలు, ఐక్యత, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఇలాంటి సంప్రదాయ వేడుకలు భావితరాలకు మన సంస్కృతిని అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మాజీ సర్పంచ్ ధనావత్ సైదా నాయక్, కురువ నాయక్, సురేష్, రమేష్, బాల, బాలు, రవి నాయక్‌తో పాటు బీఆం ్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫీజుల బకాయి బిజెపి లడాయి పోస్టర్ ఆవిష్కరణ

**భువనగిరి, జులై 26 (విజన్ ఆంధ్ర)**



యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమారస్వామి ఆధ్వర్యంలో ఫీజు బకాయిలు బీజేపీ లడాయి ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ లోకి రాకముందు ప్రతి నిరుద్యోగి ఉద్యోగం ఇస్తామని మోసం చేసి గద్దెనెక్కి ఉద్యోగాలు ఇవ్వక పీజు రియంబర్స్మెంట్ చెల్లించక 40 లక్షల మంది విద్యార్థులు ఉద్యోగాలు లేక కాలేజీ యజమాని సర్టిఫికెట్లు ఇవ్వక రోడ్డున పడే పరిస్థితి వచ్చింది ఇప్పటికైనా 15 వేల కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం బీజేవై ఎం మాజీ అధ్యక్షులు పట్నం కాపిల్ గిరిజన మోర్చా అధ్యక్షులు కిషన్ నాయక్ ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి బీజేవైఎం నాయకులు ముక్కెర్ల గణేష్ యాదవ్ చేర్యాల శంకర్ సాయి ప్రసాద్ చైతన్య బుచ్చిబాబు శివ పరమేష్ సిద్దు గౌడ్ భరత్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో భారీగా కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ పట్టివేత

పదార్థాల తయారీ,నిల్వ,రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని,చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. "ప్రజల ఆరోగ్యంతో ఆటలొద్దు" అని స్పష్టం చేశారు. ఒక చిన్న ఆధారంతో నెట్‌వర్క్ అంతటినీ ఛేదించి,ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో అద్భుతమైన చాకచక్యం ప్రదర్శించిన, రామన్నపేట సీఐ ఎం. రవి,ఎస్సై జి. సతీష్, సిబ్బందిని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి 57వ వారం జ్ఞానమాల

**బీబీనగర్, జులై 26 (విజన్ ఆంధ్ర):**



కొండమడుగు గ్రామంలో ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి 57వ వారం జజనమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కొండమడుగు గ్రామ పంచాయతీ కరోబార్ నాంపల్లి భాస్కర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి ఆలోచన విదానాన్ని ఆశయాలను ప్రజల్లోకి తీసుకొనివెల్లడానికి ఈ జజనమాల కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని నేటీ యువత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను అనుసరించి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు అంబేద్కర్ గారు తన యొక్క జాజనంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారు అన్నారు నేటి యువత మహనీయుల అడుగు జాడల్లో నడవాలని అన్నారు . ప్రజలందరూ ఈ జాజనమాల కార్యక్రమంలో ప్రతి ఆదివారం పాల్గొనాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొండమడుగు ఎమ్మార్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డ్ సభ్యులు కాడిగళ్ల బాబురావు, వార్డ్ సభ్యులు. బొడ్డు రజిత భాస్కర్ మాజీ సర్పంచ్ శివగళ్ల ఇస్తరి, భూషపాక మల్లేష్, ఎంఆర్ఫిఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నగల్ల లింగ స్వామి, మంద పెంటయ్య, పంజాల రమేష్, పంజాల శ్రీనివాస్ , బొడ్డు శివ బాబు, కొమ్ము భాస్కర్, ఏర్పుల సుక్కయ్య, చిలకగూడెం బాలరాజు , ఎండి మున్న , బండమీది పాండు, శివగళ్ళ శివ , దొడ్డి శీను, బిక్షపతి , శంకర్, నవదీప్, ఉత్తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## అమర జవాన్ల త్యాగాలు చిరస్మరణీయం

**భువనగిరి, జూన్ 26(విజన్ ఆంధ్ర):**




భారతీయ జనతా యువమోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని భువనగిరి పట్టణం లోని రైతు బజార్ చౌరస్తా వద్ద అత్యంత ఘనంగా నిర్వహించారు. బీజేవైఎం అధ్యక్షులు శ్రీ దయ్యాలా కుమార్ స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భారత్ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ 1999 కార్గిల్ యుద్ధంలో మాతృభూమి రక్షణ కోసం, మైనస్ డిగ్రీల చలిని సైతం లెక్కచేయకుండా శత్రువులతో పోరాడి వీరమరణం పొందిన భారతీయ సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. పాకిస్తాన్ చొరబాటుదారులను తరిమికొట్టి, మన త్రివర్ణ పతాకాన్ని కార్గిల్ శిఖరాలపై ఎగురవేసిన "ఆపరేషన్ విజయ్" భారతీయుల శౌర్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. సరిహద్దుల్లో జవాన్లు అప్రమత్తంగా కాపలా కాయడం వల్లే దేశ ప్రజలందరూ ప్రశాంతంగా నిద్రించగలుగుతున్నారని తెలిపారు. నేటి యువత సైనికుల దేశభక్తిని, క్రమశిక్షణను ఆదర్శంగా తీసుకుని దేశ సేవలో భాగస్వాములు కావాలని, అప్పుడే అమరవీరుల బలిదానాలకు నిజమైన గౌరవం దక్కుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమము పాల్గొన్న నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా , భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, డిఎల్ఎన్ గౌడ్ కిషన్ నాయక్, పట్నం కపిల్ , కృష్ణ చారి , గణేష్, సాయి పరమేష్, వెంకట్ రెడ్డి, మహేష్ ,సిద్దు గౌడ్ పాల్గొన్నారు

## జానపద సంఘం డివిజన్ అధ్యక్షుడిగా సైదులు గౌడ్

**పెన్ పహాడ్ , జూలై 26 ( విజన్ ఆంధ్ర):**



తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం సూర్యాపేట జిల్లా నూతన కమిటీని ఆదివారం ఘనంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ కమిటీలో సూర్యాపేట డివిజన్ అధ్యక్షుడిగా పెన్ పహాడ్ మండలంలోని ధర్మపురం గ్రామానికి చెందిన పొడిశెట్టి సైదులు గౌడ్ నియమితులయ్యారు. అలాగే పెన్‌పహాడ్ మండల అధ్యక్షుడిగా సాలం కృష్ణయ్యను, ప్రధాన కార్యదర్శిగా చేవుగాని అంజయ్య గౌడ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన బాధ్యులు మాట్లాడుతూ... జానపద కళల పరిరక్షణకు, కళాకారుల సంక్షేమానికి శ్రమిస్తామని పేర్కొన్నారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు పాల్గొన్నారు.

## గనుల భద్రతలో మహా సిమెంట్ కు అవార్డులు.

**మేళ్ళ చెరువు. జూలై 26 ( విజన్ ఆంధ్ర)**




గనుల భద్రతలో మేళ్లచెరువు సున్నపురాయి గనులకు సంబంధించిన భద్రత లో పలు అవార్డులు ను సొంతం చేసుకుంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ – ( డిజిఎంసి) , మెయిన్స్ సేఫ్టీ ప్రొడక్టివిటీ అసోసియేషన్ ఆధ్వర్యం లో హైద్రాబాద్ నందు శనివారం జరిగిన 40వ మైన్స్ సేఫ్టీ వీక్ 2024–2025 – రాష్ట్ర స్థాయి ముగింపు వేడుకల్లో మహా సిమెంట్స్, మేళ్లచెరువు అద్భుత ప్రతిభ కనబరిచింది. మేళ్లచెరువు సిమెంట్ వర్క్స్ పరిధిలోని అన్ని విభాగాలు కలిపి మొత్తం 15 బహుమతులను కె. శ్రీనివాసరావు,( మైన్స్ జి.ఎం) , మైన్స్ టీమ్ తీసుకున్నారు. మేళ్లచెరువు లైమ్ స్టోన్ మైన్స్, వేపలమాదారం లైమ్ స్టోన్ మైన్స్ కు ఈ అవార్డులు దక్కాయి. ఈ సందర్భంగా యూనిట్ హెడ్ శ్రీనివాస రావు మాట్లాడుతూ "మా మైన్స్ విభాగంలో అన్ని రకాల భద్రతా చర్యలు, ఎన్విరాన్మెంట్ పరిరక్షణ , ఆధునిక ఇన్నోవేషన్స్ తో మైన్స్ నిర్వహిస్తున్నందుకే ఈ బహుమతులు వచ్చాయని, ఈ విజయంలో కృషి చేసిన చౌటుపల్లి, మేళ్లచెరువు, వేపలమాదారం మైన్స్ టీం సభ్యుల ను అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రైజులు ఇంకా చాలా సాధిస్తామని తెలిపారు.

## వీధి మాంసం విక్రయాలపై మిర్యాలగూడ పురపాలక అధికారుల కొరడా

**మిర్యాలగూడ, జూలై 26 విజన్ ఆంధ్ర**



వీధుల్లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న మాంసం విక్రయాలపై మిర్యాలగూడపురపాలక అధికారులు తనిఖీలు నిర్వహించారు. పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా మాంసం విక్రయిస్తున్న పలువురు వ్యాపారులకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. శానిటరీ ఇన్స్పెక్టర్ రవితేజ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టగా, శానిటరీ జవాన్లు పాల్గొన్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మాంసం విక్రయదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని అధికారులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## క్రీడా పాఠశాలకు దామెర భీమనపల్లి విద్యార్థిని ఎంపిక

**మర్రిగూడ, జులై 26(విజన్ ఆంధ్ర ):**



మర్రిగూడ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, దామెర భీమనపల్లిలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని బుషిపాక తనుశ్రీ తండ్రి: ప్రకాష్ ఇటీవల నిర్వహించిన స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలలో ప్రతిభ కనబరిచి రీజినల్ స్పోర్ట్స్ స్కూల్, కరీంనగర్లో సీటు సాధించడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఉదావత్ లచ్చిరాం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులకు స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం నిర్వహించే ఎంపికపోటీలకు ఉచితంగా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు .ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇస్తున్నామని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పిం చాలని కోరారు. విద్యార్థిని తనుశ్రీ సాధించిన ఈ విజయంపై ఉపాధ్యాయులు వై. మంజులత, కొంద శ్రీనివాస్, మీనా, గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు,గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## జాతీయ ఉత్తమ సర్పంచ్ 2026 అవార్డు అందుకున్న కొప్పుల వెంకట్ రెడ్డి

### ఆయన చేసిన సేవలను గుర్తించి అవార్డు అందజేసిన బహుజన సాహితీ అకాడమీ సంస్థ

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జులై 26 విజన్ ఆంధ్ర:**



తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కొండాపురం గ్రామ సర్పంచ్ జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకట్ రెడ్డి కి హైదరాబాదులోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన భవనంలో ఏర్పాటు చేసిన నేషనల్ బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో నేషనల్ ఉత్తమ సర్పంచ్ 2026 అవార్డు పురస్కారం అందుకున్న కొప్పుల వెంకట్ రెడ్డి ఈ సందర్భంగా నేషనల్ బహుజన సాహిత్య అకాడమీ సంస్థ వారు మాట్లాడుతూ వెంకట్ రెడ్డి చేసిన సేవలను గుర్తించి సామాజిక కార్యక్రమాలను రాజకీయంగా కాకుండా తన వ్యక్తిగతంగా జిల్లాని తన సొంత మండలాన్ని గ్రామాన్ని అభివృద్ధి పదంలో తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకు వచ్చి ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు అనంతరం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాకు నా సొంత ఊరికి నా సొంత మండలానికి సేవ చేయాలనే లక్ష్యంతోనే ముందుకు వచ్చానని నా గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి ఏకగ్రీవంగా సర్పంచ్ పదవి బాధ్యతలు అప్పజెప్పారు కానీ నేను పదవి కోసం కాదు గ్రామాన్ని మండలాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో గ్రామ ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో వచ్చానని ఈరోజు నేను చేసిన సేవలే ఈ అవార్డు తీసుకువచ్చాయని సంతోషంగా తెలిపారు అంతేకాకుండా గ్రామంలో 50 లక్షల రూపాయలు తో గుడి నిర్మిస్తున్నానని గ్రామంలో వంతెన నిర్మాణాన్ని కోసం మంత్రిని కలిసి నిధులు మంజూరు చేయించామని త్వరలోనే వంతెన నిర్మాణం పూర్తి చేసి ఆరు గ్రామాల ప్రజల కల నెరవేరుస్తున్నామని అన్నారు మోట కొండూరు మండలానికి స్వర్గపురి రథం అందజేశానని అంతేకాకుండా గ్రామ ప్రజల కోసం వారి సాధకబాధకాలలో ముందుంటూ వారికి నా తోచిన సహాయ సహకారాలు అందిస్తూ నేను చేసిన సేవలను సామాజిక కార్యక్రమాలను గుర్తించి ఈరోజు నేషనల్ ఉత్తమ సర్పంచ్ అవార్డు అందజేసిన నేషనల్ బహుజన సాహిత్య అకాడమీ సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు రాబోయే రోజుల్లోనా సొంత మండలం తో పాటు జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలిపారు రాష్ట్రంలో ప్రతి సర్పంచ్ తన సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ముందుండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు నేషనల్ బహుజన సాహిత్య అకాడమీ సంస్థ సభ్యులు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

**రాజపేట, జూలై 26 (విజన్ఆంధ్ర)**



గ్రామీణ ప్రజలకు అత్యాధునిక గుండె, న్యూరో వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో రాజపేట మండలం సోమారం గ్రామానికి చెందిన బొమ్మకంటి బ్రదర్స్ సహకారంతో ఆదివారం హైదరాబాదుకు చెందిన కేన్స్ కార్డియో మరియు న్యూరో వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గొలుసుల అనూష యాకూబ్ ప్రారంభించారు. ఆధ్వర్యంలో శిబిరంలో ప్రముఖ సీనియర్ కార్డియాలజిస్టు డా. కిరణ్ లక్కిరెడ్డి (ఎండీ, డీఎం--కార్డియాలజీ, జిప్మర్) నేతృత్వంలోని వైద్య బృందం రోగులను పరీక్షించి గుండె, న్యూరో సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించారు. అవసరమైన వారికి చికిత్సలు, తదుపరి వైద్య పరీక్షలపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గుండె రక్తనాళాల క్లిష్ట సమస్యలకు కాంప్లెక్స్ కొరోనరీ సీటీఓ స్టెంటింగ్, (టావీ) ద్వారా గుండె వాల్వ్ మార్పిడి, స్ట్రక్చరల్ హార్ట్ ఇంటర్వెన్షన్స్ వంటి అత్యాధునిక చికిత్సలు తమ క్లినిక్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గుండె సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకుంటే ప్రాణాపాయ పరిస్థితులను నివారించవచ్చని సూచించారు. గుండె, న్యూరో వ్యాధులకు ఒకే వేదికపై నిపుణుల సేవలు అందించాలనే లక్ష్యంతో క్లినిక్ పనిచేస్తోందని నిర్వాహకులు తెలిపారు. రోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కన్సల్టేషన్, నిర్ధారణ, చికిత్స సదుపాయాలు కల్పిసున్నట్లు వెల్లడించారు. ఈ శిబిరంలో సీవీటీ నిపుణులు సాయి కిరణ్,సంపత్,భరత్,ఇర్ఫాన్, రేడియాలజీ విభాగానికి చెందిన సాయి అభిరామ్, శివకృష్ణ, అసిస్టెంట్ కార్డియాలజిస్టులు నవీన్, ఆనంద్,డా. గిరిధర్ సేవలందించారు. కార్యక్రమంలో బొమ్మకంటి అంజయ్య, బొమ్మకంటి శ్రీనివాస్, బొమ్మకంటి జంపయ్య, బొమ్మకంటి లింగయ్య, తాళ్లపల్లి నాగరాజు, చిన్నం సిద్దిరాజు, చిట్టిమెల్ల వెంకటేశ్, బండ నరేష్, చిన్నం సంపత్, తావిటి శ్రీశైలం, బండ సాయిమల్లయ్య, దొంగ యాదవరెడ్డి, మహిళలు, గ్రామస్థులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## పంచాక్షరీ మంత్రంతో అఖండ శివనామస్మరణ

**మేళ్ళ చెరువు. జూలై 26( విజన్ ఆంధ్ర):**



శ్రీ ఇష్టకామేశ్వరి సమేత స్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవస్థానం మేళ్లచెరువు నందు సకాలంలో వర్షాలు కురవాలని, రైతులకు మంచి పంటలు పండాలని కోరుతూ భక్తులుచే అఖండ శివనామ జపం నిర్వహించడం జరిగింది. ఓం నమశ్శివాయ పంచాక్షరీ మంత్రముతో 24 గంటల అఖండ శివనామ జపం ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం 7:30 గంటలకు ప్రారంభమైన ఈ శివనామ స్మరణ ఆదివారం ఉదయం అదే సమయంలో ముగిసింది. అనంతరం స్వామి వారికి నిత్యాభిషేకాలు, పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ వితరణ తర్వాత ఉదయం 8గంటలకు మూల విరాటుకి పూజారి స్వాములచే 108 బిందెలతో ప్రత్యేక జలాభిషేకం నిర్వహించారు. అదే సమయంలో దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాయు లింగానికి భక్తుల స్వహస్తాలతో 108 బిందెలతో జలాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. అనంతరం స్వామి వారికి అలంకరణ మహా నివేదన, మంగళ నిరాజన మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగం అనంతరం మేళ్లచెరువు వాస్తవ్యులు రామకృష్ణారెడ్డి ( నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు) లక్ష్మీ (మాజీ ఎంపీపీ, మేళ్లచెరువు మండలం) దంపతుల సహాయ సహకారాలతో ప్రసాదం, అల్పాహారం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అఖండ శివనామస్మరణ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులైనారు.

## తిరుమలగిరి అంబేద్కర్ కాలనీలో పోలీసు కార్డెన్ సెర్చ్

**తనిఖీల్లో పాల్గొన్న 80 మంది పోలీస్ సిబ్బంది**

**- 37 బైకులు, 3 ఆటోలు సీజ్..కాలనీలో ప్రతి ఇల్లు తనిఖీ.. అనుమానితుల వేలిముద్రల తనిఖీ**

**తిరుమలగిరి, జూలై 26 (విజన్ ఆంధ్ర)**



సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు నేరాల నివారణే ధ్యేయంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఆదివారం తిరుమలగిరి పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో భారీ కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. ఈ ముమ్మర తనిఖీల్లో సరైన పత్రాలు లేని 37 మోటార్ సైకిళ్లను, 3 ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిఎస్పీతో పాటు ముగ్గురు సిఐలు, 8 మంది ఎస్ఐలు సహా మొత్తం 70 మంది పోలీస్ సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. కాలనీలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తుల వేలిముద్రలను బయోమెట్రిక్ పరికరాల ద్వారా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ...ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడం, వారిలో పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంపొందించడం కోసమే ఈ కార్డాన్ సెర్చ్ నిర్వహించాం. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, డ్రగ్స్ సరఫరాను నిరోధించడంతో పాటు కొత్త వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాం. వాహనదారులు రోడ్డు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి, వాహనాలకు సంబంధించిన అన్ని అనుమతి పత్రాలను కలిగి ఉండాలి. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, తమ ఉజ్వల భవితవ్యం కోసం కష్టపడి పైకి రావాలి." అని పిలుపునిచ్చారు.

## నూతన ఎస్ఐ సురేష్ యాదవ్‌కు సన్మానం

**మాడుగులపల్లి, జూలై 26 విజన్ ఆంధ్ర**



మండల సబ్ ఇన్స్ పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సురేష్ యాదవ్ ను ఆదివారం తోపుచర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గౌని నిరంజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, మీసాల నాగేందర్, మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సామరాజు, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు బొప్పని నాగేష్ , మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనం తరంఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పర్యవేక్షణకుపోలీసులకు సహకరించాలని కోరారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్



**తిరుమలగిరి, జూలై 26 (విజన్ ఆంధ్ర):**తిరుమలగిరి మున్సిపాలిటీ 11 వార్డుకు చెందిన గాదరబోయిన లింగమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. వారి పార్థివ దేహానికి తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి గారు వైస్ చైర్మన్ ఏమోజు గోవిందమ్మ రవీందర్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గాదరబోయిన పెద్దలింగన్న గాదరబోయిన నాగేష్ , వీరేష్, పలువురు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై తన మార్క్ చాటుకుంటున్న ఎమ్మెల్యే కుంభం

**భువనగిరి జూన్26(విజన్ ఆంధ్ర):**



పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి,అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఆదివారం భువనగిరి పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో కొనసాగుతున్న అభివృద్ధి పనులను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , భువనగిరి పట్టణానికి చెందిన ఇతర ప్రజా ప్రాధాన్యలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని కోర్టు సమీపంలో కొనసాగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులు మరియు ఆర్‌బీ నగర్ వద్ద చేపడుతున్న ఫుట్‌పాత్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, నిర్దేశించిన ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోపు నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, పారిశుద్ధ్య సౌకర్యాలు, సురక్షితమైన నడక మార్గాలు అందుబాటులోకి తీసుకురావడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం భువనగిరి పాత బస్టాండ్ మార్కెట్ వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## లపంగి నర్సింహాకు జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు ప్రదానం

**మర్రిగూడ, జూలై 26(విజన్ ఆంధ్ర ):**



ఉమ్మడి నల్గొండ జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, రాంరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహా 'జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు -- 2026'ను అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఆయన ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింహా మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం తన జీవితంలో ఒక చిరస్మరణీయ ఘట్టమని సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డు వ్యక్తిగతంగా తనకు వచ్చిన గౌరవం మాత్రమే కాదని, రాంరెడ్డిపల్లి గ్రామ ప్రజల విశ్వాసానికి, గ్రామాభివృద్ధికి, ప్రజాసేవకు దక్కిన ఉమ్మడి గుర్తింపు అని ఆయన పేర్కొన్నా రు .తన ప్రతి అడుగులో ప్రోత్సహించిన గ్రామ ప్రజలకు, పంచాయతీ సభ్యులకు, అధికారులకు, కుటుంబ సభ్యులకు స్నేహితులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ స్థాయి అవార్డు సాధించిన లపంగి నర్సింహాకు ప్రజాప్రతినిధులు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ కార్యకర్తలు సంయమనం పాటించాలి

**నూతనకల్, జూలై 26 ( విజన్ ఆంధ్ర)**



తుంగతుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సం యమనం పాటించాలని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం చంద్రకళ పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనోవేదనకు గురవుతున్నారని, కార్యకర్తలు అందరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకవచ్చారని, అధికారంలోకి వచ్చిన ఆనందం కూడా కార్యకర్తలకు లేకుండా కొంతమంది స్వార్థ రాజకీయాల కొరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను వర్గాలుగా విభజించి కాంగ్రెస్ పార్టీని నాశనం చేయొద్దని,ఇకనైనా రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ, అధిష్టానం పెద్దలు త్వరగా స్పందించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోవేదనను తగ్గించి అందరిని సమన్వయపరిచి తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడాలని మహేశ్వరం చంద్రకళ అధిష్టానం పెద్దలను కోరారు.

## బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత

**తుంగతుర్తి, జూలై 26:( విజన్ ఆంధ్ర)**



తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన కత్తుల వెంకన్న సతీమణి కత్తుల నవ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబానికి జీఆర్ ఫౌండేషన్ మానవతా దృక్పథంతో అండగా నిలిచింది. ఫౌండేషన్ చైర్మన్ గోపాగాని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నల్లబెల్లి వెంకటేష్, బొంకూరి రాంబాబు, పోలేపల్లి కిరణ్, దుర్సోజు శివకుమార్, అంబేద్కర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కొండగడుపుల ప్రశాంత్, కత్తుల నరేందర్, కత్తుల నవీన్, మల్లెపాక అజిత్, బంగారు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్

**భువనగిరి జూన్ 26(విజన్ ఆంధ్ర):**



యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షులు దయ్యాల కుమారస్వామి ఆధ్వర్యంలో ఫీజు బకాయిలు బీజేపీ లడాయి ప్రోగ్రాం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఉట్కూర్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వ లోకి రాక ముందు ప్రతి నిరుద్యోగి ఉద్యోగం ఇస్తామని మోసం చేసి గద్దెనెక్కి ఉద్యోగాలు ఇవ్వక పీజు రియంబర్స్మెంట్ చెల్లించక 40 లక్షల మంది విద్యార్థులు ఉద్యోగాలు లేక కాలేజీ యజ మాని సర్టిఫికెట్లు ఇవ్వక రోడ్డున పడే పరిస్థితి వచ్చింది ఇప్పటికైనా 15 వేల కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాయ దశరథ ,జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ ,పట్టణ అధ్యక్షులు రత్నపురం బల రాం ,బీజేవైఎం మాజీ అధ్యక్షులు పట్నం కాపిల్ , గిరిజన మోర్చా అధ్యక్షులు కిషన్ నాయక్ , ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి బీజేవైఎం నాయకులు ముక్కెర్ల గణేష్ యాదవ్ , చేర్యాల శంకర్ సాయి ప్రసాద్ ,చైతన్య, బుచ్చిబాబు , శివ, పరమేష్ ,సిద్దు గౌడ్ భరత్ పవన్, పాల్గొన్నారు.

## చెర్వుగట్టు అగ్ని ప్రమాద బాధితుల్ని ఆదుకోవాలి

**నార్కట్ పల్లి, జూలై 26(విజన్ ఆంధ్ర ):**



మండలంలోని చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర దేవాలయం సమీపంలో ఆదివారం తెల్లవారు జామున జరిగిన అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వెంటనే ఆర్థిక సాయం అందించాలని కలెక్టర్,మంత్రి ఘటన స్థలాన్ని సందర్శించి బాధితులకు తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు వర్షిత్ రెడ్డి బీజేవైఎం అధ్యక్షుడు కమ్మంపల్లి సతీష్ కుమార్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న నార్కట్పల్లి మండల అధ్యక్షులు మెడబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో ఆస్తి నష్టం బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**నార్కట్ పల్లి, జులై 26(విజన్ ఆంధ్ర ):**



నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చెరువుగట్టు పుణ్యక్షేత్రం వద్ద ఆదివారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్నిప్రమాదంలో ఆస్తి నష్టం జరిగిన బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ కోరారు.ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన షాపులను, బాధిత కుటుంబాలను మల్లం మహేష్ పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెరువుగట్టు పుణ్యక్షేత్రం వద్ద నిత్యం వివిధ రకాల వస్తువులు విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్న సుమారు 20 కుటుంబాలు ఈ ప్రమాదంతో తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు.అగ్నిప్రమాదంలో షాపుల్లో ఉన్న వ్యాపార సరుకులు, నగదు, ఇంటి వినియోగ వస్తువులు, విద్యార్థుల విద్యా సర్టిఫికెట్లు, ఇతర విలువైన పత్రాలు పూర్తిగా కాలిపోయాయని, దీంతో బాధిత కుటుంబాలు ఒక్కసారిగా జీవనాధారాన్ని కోల్పోయి రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో కోట్ల రూపాయల మేర ఆస్తి నష్టం సంభవించిందన్నారు. బాధిత కుటుంబాలకు తక్షణమే ఆర్థిక సహాయం అందించి, ప్రతి కుటుంబానికి తగిన నష్టపరిహారం ప్రకటించాలని, ఉపాధి పునరుద్ధరణ కోసం ప్రత్యేక సహాయక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చెరువుగట్టు పుణ్యక్షేత్రం పరిసరాల్లో విద్యుత్ వ్యవస్థను సమగ్రంగా పరిశీలించి, అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఆయన వెంట డివైఎఫ్ఐ నార్కట్‌పల్లి మండల నాయకులు దండు వంశీ, పాలకూరి నరేష్, శివ, నాగయ్య తదితరులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థి పోరాట ఫలితమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

**చిట్యాల, జులై 26 (విజన్ ఆంధ్ర):**



నీట్ తో పాటు జాతీయ స్థాయి పరీక్షల పేపర్ లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థి,యువజన ఉద్యమాల విజయమని డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ అన్నారు.చిట్యాలలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేపర్ లీక్ ల వల్ల లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయారని,జెన్ జి విద్యార్థులు,డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ పోరాటాల ఫలితమే రాజీనామా అని,పారదర్శక పరీక్షలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్,మండల నాయకులు కొంపల్లి భరత్,జిట్ట సురేష్,కేతరాజు నవీన్,క్రాంతి,ప్రసాద్,గోలి మనోహర్,మన్నగిరి,యశ్వంత్,హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ

**మునుగోడు, జులై 26(విజన్ ఆంధ్ర)**




మునుగోడు మండల కేంద్రం లో ని మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ లో కంచర్ల సందీప్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో. కంచర్ల సందీప్ దుబ్బ పురోషోత్తం రెడ్డి మల్ల వెంకట్ ఉపాధ్యాయులు విద్యార్థులు,తదితరులు, పాల్గొన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన నాగం వర్షిత్ రెడ్డి

**చిట్యాల, జులై 26(విజన్ ఆంధ్ర)**



చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ కాసోజు శంకరాచారి – శోభారాణి దంపతుల కుమారుడు అశ్విక్ ఆచార్య నూతన పట్టు వస్త్రాల కరణ మహోత్సవ వేడుక చిట్యాల పట్టణంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి విచ్చేసి చిన్నారి అశ్విక్ ఆచార్యను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మాస శ్రీనివాస్,మైళా నరసింహ,గుండాల నరేష్, గంజి గోవర్ధన్,పల్లె వెంకన్న, కంబాలపల్లి సతీష్,గంజి కృష్ణయ్య,ఐతరాజు రమేష్,వరికుప్పల నరసింహ,చెన్నోజు వెంకటేశ్వర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27 నుండి 29 వరకు రైతు మేళా

**చిట్యాల, జులై 26(విజన్ ఆంధ్ర):**



ఎల్-నినో ప్రభావంతో సరైన వర్షపాతం లేక వరి సాగుకు అనుకూలంగా లేనందున నారు పోసిన రైతులు వరి నాట్లు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు పండించాలని మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు కోరారు. ఈ మేరకు ఈ నెల 27 నుండి 29 వరకు మూడు రోజుల పాటు చిట్యాల మండల కేంద్రం లోని రైతు వేదికలో రైతు మేళా నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ మేళాలో కంది,పెసర,మినుము, నువ్వులు, జనపనార విత్తనాలు అందుబాటులో ఉంటాయని,రైతులు వేదికకు విచ్చేసి విత్తనాలను పరిశీలించి వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని ప్రత్యా మ్నాయ పంటలు సాగు చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అమీనాబాద్ ఎస్సీలకు కమ్యూనిటీ హాల్ విషయంలో అన్యాయం.! అంబేద్కర్ యువజన సంఘం ఆగ్రహం.

**అనంతగిరి, జులై 26 (విజన్ ఆంధ్ర):**

సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలోని అమీనాబాద్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరుపై గత 15 ఏళ్లుగా హామీలకే పరిమితమవుతున్నారని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మీసాల సాయి, మాజీ అధ్యక్షులు దేవపంగు రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు మాట్లాడుతూ, ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరైందని పలుమార్లు ప్రచారం చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదని ఆరోపించారు...అయితే ముందుగా బీసీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయించుకోవడం ఎస్సీల పట్ల వివక్షను,నిర్లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోందని విమర్శించారు. గ్రామంలోని ఎస్సీ ప్రజలకు కూడా కమ్యూనిటీ హాల్ అత్యవసరమని, సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక భవనం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అమీనాబాద్ గ్రామానికి ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను వెంటనే మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు ఇకనైనా హామీలతో కాలయాపన చేయకుండా సమస్యను పరిష్కరించాలని కోరారు.లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఎస్సీ సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎస్సీ వర్గాలకు న్యాయం జరిగే వరకు తదుపరి కార్యాచరణ తీసుకొని తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మీసాల రాజేష్, మీసాల వెంకట్రావు, దొడ్డెల నరేష్, దాసరి వంశీ పాల్గొన్నారు.

## సుమతమ్మ మృతికి నివాళులు

**నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి, జులై26 (విజన్ ఆంధ్ర);**



పెద్దవూర మండలం పులిచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుజ్జ చెన్నారెడ్డి సతీమణి గుజ్జ సుమతమ్మ అనారోగ్యం కారణంగా మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జటవత్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు-చింతపల్లి సర్పంచ్ జటవత్ రవి నాయక్,దేవసాని శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రమావత్ రవి నాయక్,మెండే సైదులు యాదవ్,పొదిల్ల శ్రీనివాస్,నడ్డి బాలరాజు,మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ రవి నాయక్, వీరబోయిన వెంకటయ్య,రామావత్ రవి నాయక్,బుడిగపాక లక్ష్మయ్య,బొడ్డుపల్లి వెంకటయ్య, రమావత్ చందు,బుడిగపాక సత్యనారాయణ,బాలగోని ఎల్లయ్య గౌడ్,నారబోయిన నారాయన,రామావత్ కిషన్ నాయక్, రమేష్,వీరబోయిన అంజి, లోకానందం,గుణబోయిన ఈదయ,కోమల్ల నరసింహ, తలారి అఖిల్. తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మంచినీటి సదుపాయం ఏర్పాటు

**నాంపల్లి, జులై 26 (విజన్ ఆంధ్ర):**



మండలంలోని చినరాయిణీ కొండ పర్వత శిఖరం పై స్వయంభుగా వెలసిన మహిషాసుర మర్దిని శివాలయంలో తొలి ఏకాదశి వేడుకల సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని తమ కోరికలు తీర్చుకోవడానికి విచ్చేసిన వేలాది మంది భక్తులకు మంచినీటి దప్పికను తీర్చడానికి కొండ కింది భాగంలో చిట్టెంపాడు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు గడ్డం మధు, కోరే ప్రేమలీల సత్యనారాయణ దంపతులు, బుష్పాక లక్ష్మయ్య ప్రమీల దంపతులు, బోయపల్లి యాదమ్మ సైదులు దంపతులు, పరిశుద్ధమైన నీటిని పంపిణీ చేసి భక్తుల దప్పిక తీర్చారు. గ్రామ పంచాయతీకి చెందిన వార్డ్ మెంబర్లు భక్తుల సౌకర్యం కోసం వారి దప్పికను తీర్చడానికి పరిశుభ్రమైన మంచినీటిని అందించడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం, టి యు డబ్ల్యు జే-143 మునుగోడు నియోజకవర్గం, ఉపాధ్యక్షులు కామిశెట్టి ప్రెస్ యాదయ్య,టీయూడబ్ల్యూజే-143, మండల శాఖ అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రీషియన్ పెరుమాండ్ల వెంకటయ్య, గంటల వెంకటయ్య, కత్తెర వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**అనంతగిరి, జులై 26 (విజన్ ఆంధ్ర):**



హుజూర్ నగర్ నియోజకవర్గంలోని చింతలపాలెం మండల పరిధిలోని చింత్రియాల గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అనంతగిరి మండల యన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు కొల్లు సుబ్బారావు ఒక ప్రకటనలో కోరారు.నేడు ఆయన మండల కేంద్రం అనంతగిరిలో విలేకరు లతో మాట్లాడుతూ ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు .తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత యన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు.

## లారీ ఢీకొని యువకుడుమృతి, మరో ఇద్దరికి గాయాలు

**మిర్యాలగూడ, జులై 26 ( విజన్ ఆంధ్ర ):**



మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం శివారు జంకు తండా ఎక్స్ రోడ్డు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో లారీ ఢీకొని బైక్ పై వెళ్తున్న ఓ యువకుడు చనిపోగా, మరో ఇద్దరికి గాయాలైన సంఘటన జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని బాపూజీ నగర్ కు చెందిన గుడుగుంట్ల విజయ్ ప్రసాద్ (31) తన స్నేహితుడైన కొండ అజయ్ బైకు పై కోదాడ - జడ్చర్ల హైవేపై వెళ్తూన్నాడు. బైక్ నడుపుతున్న అజయ్ లారీని ఓవర్ టేక్ చేసి జంకుతండా వైపు వెళ్లేందుకు మలుపు తిరుగుతుండగా వెనక నుండి అతివేగంగా వచ్చిన లారీ బైకు ను బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో విజయ్ ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందగా, అజయ్ తో పాటు మరో యువకుడు గాయాల పాలయ్యారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి మల్లేశం ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ గొల్ల ప్రకాష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై ఎం లక్ష్మయ్య తెలిపారు.

## బిజెపి కౌన్సిలర్ల ఫ్లోర్ లీడర్ గా బుడ్డ సురేష్ ఏకగ్రీవ ఎన్నిక...

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, జులై 26 విజన్ ఆంధ్ర**



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ అధ్యక్షులు కదారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్ ఎన్నిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకుల సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలో పాల్గొన్న బిజెపి కౌన్సిలర్లు ఫ్లోర్ లీడర్ గా 18 వ వార్డ్ కౌన్సిలర్ బుడ్డ సురేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బుడ్డ సురేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై మున్సిపాలిటీలో గలమెత్తి పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, దూడల బిక్షం గౌడ్,రమణగొని శంకర్,ఆలే శ్రీలత చిరంజీవి,పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి,పోలోజు శ్రీధర్ బాబు, ఉడుగు వెంకటేశం గౌడ్,ఉబ్బు బుచ్చయ్య, కాసుల వెంకటేశం,కడవేరు పాండు, గుండెబోయిన వేణు, పర్నె అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన డాక్టర్ ఉజ్జిని మంజుల

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, జులై 26 విజన్ ఆంధ్ర**




హైదరాబాద్ లో తెలంగాణ మల్లఖంబ్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ మల్లఖంబ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా చౌటుప్పల్ కు చెందిన ట్రినిటీ హై స్కూల్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ట్రినిటీ స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణ రావు ని చీఫ్ పాటర్న్ గా ఎన్నిక చేయడం జరిగినది. వీరికి తెలంగాణ మల్లఖంబ్ అసోసియేషన్ అధ్యక్షులు ముఖేష్ దేశ్ముఖ్ ఎన్నిక పత్రాలు అందజేయడం జరిగినది. అనంతరం డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మల్లఖంబ్ క్రీడ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన అన్ని జిల్లాల అధ్యక్షులకు కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మల్లఖంబ్అసోసియేషన్ మెంబర్స్, అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగినది.

## కటికనేని లక్ష్మణరావు 82వ జయంతి వేడుకలు

**పెద్ద అడిశర్లపల్లి, జూలై 26 న్యూస్**



అంగడిపేట గేట్ వద్ద గణపురం గ్రామానికి చెందిన మహనీయుడు కటికనేని లక్ష్మణరావు గారి 82వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ దేవర కొండ నియోజకవర్గ మాజీ ఇన్చార్జి రమావత్ రవీంద్ర కుమార్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కటికనేని లక్ష్మణరావు గారి సేవలను స్మరించుకున్నారు. సమాజ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఆయన చేసిన విశేష కృషిని ఆయన కొనియాడరు. వారి ఆశయాలను భావిత˜రాలు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కటికనేని లక్ష్మణ రావు విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జులై 26 విజన్ ఆంధ్ర**



పట్టణంలోని యుపిఎస్ నెంబర్ 3 1993 - 94 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమ్మర వేసుకుంటూ జ్ఞాపకాలను గుర్తుచేకున్నారు. ఉపాధ్యాయులు మల్లయ్య, మురళి లు మాట్లాడుతూ విద్యార్థులు విద్య నేర్పిన గురువులను గుర్తించు కొని వారు చూపిన బాటలో నడిచి అభివృద్ధి చెందడమే నిజమైన సన్మాన మని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నర్సింగ్ రావు, కిషోర్, సతీష్, వెంకటేష్, రాధిక, అనురాధ, పద్మ, శ్రీనివాస్, శివానాగేందర్, రేణుక, సుజాత, గణేష్, బాలరాజు పాల్గొన్నారు.

## మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా "ఎస్కే సయ్యద్" నియామకం

**శాలిగౌరారం, జూలై 26 (విజన్ ఆంధ్ర):**



శాలిగౌరారం మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకుడు ఎస్కే సయ్యద్ బీజేపీ సూర్యాపేట జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా నియ మి తు లయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పార్టీ శ్రేణులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్కే సయ్యద్ మాట్లాడు తూ, తనను జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా నియమించేందుకు విశేషంగా కృషి చేసిన సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి చల్లా శ్రీలత రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ తుక్కాని మన్మధ రెడ్డి, సూర్యాపేట జిల్లా కార్యదర్శి గిరగాని యాదగిరి, శాలిగౌరారం మండల అధ్యక్షుడు తోట వినోద్ కుమార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, శాలిగౌరారం మండలానికి దక్కిన ఈ గౌరవాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేలా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే మైనార్టీ వర్గాల అభ్యున్నతి, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ పార్టీ సిద్ధాం తాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని ఎస్కే సయ్యద్ స్పష్టం చేశారు.

## రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి మన సంస్థ సేవలను తీసుకెళ్లడమే లక్ష్యం

**నలగొండ ప్రతినిధి, జులై 26 విజన్ ఆంధ్ర**




హైదరాబాద్లోని వాసవి సేవా కేంద్రం, లకిడికాపూల్లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ స్టేట్ లెవల్ సభ్యుల సమావేశం అభిలాష్ బోలుగూరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశంలో సంస్థ బలోపేతం, రాష్ట్రవ్యాప్తంగా సంస్థ విస్తరణ,రాబోయే కార్యాచరణ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణలోని ప్రతి జిల్లాకు స్టేట్ ఇన్చార్జ్లను నియమించాలని, అనంతరం ప్రతి నియోజకవర్గం ప్రతి మండ లంలో కమిటీలను ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయిం చారు.సమావేశంలో తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ అభిలాష్ బోలుగూరి మాట్లాడుతూ, మానవ హక్కుల పరిరక్షణలో ప్రతి సభ్యుడు బాధ్యతా యుతంగా పనిచేసి బాధితులకు న్యాయం అందించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.మిత్రులారా, మానవ హక్కులు అంటే కేవలం చట్టాల్లో ఉండే రాతలు కావు సమాజంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, గౌరవంగా, ఎలాంటి భయం లేకుండా బ్రతికే హక్కు.కులం, మతం, ప్రాంతం, లింగం అనే తేడాలు లేకుండా ప్రతి మనిషికి సమాన అవకాశాలు కల్పించడమే మానవ హక్కుల ముఖ్య ఉద్దేశం.మన తెలంగాణ రాష్ట్రంలో అనేక రకాల హక్కుల ఉల్లంఘనలు మనం చూస్తున్నాం. అణగారిన వర్గాల అణచివేత, మహిళలపై జరుగుతున్న అన్యాయాలు,కార్మికుల హక్కుల కాలరాచడం వంటి ఎన్నో సమస్యలు మన కళ్ల ముందే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ తరపున మనం కేవలం ప్రేక్షకులుగా మిగిలిపోకూడదు. బాధితుల పక్షాన నిలబడి పోరాడాల్సిన బాధ్యత మనపై ఉంది. న్యాయం కోసం ఎదురుచూస్తున్న ప్రతి ఒక్కరికీ మన సంస్థ ఒక కొండంత అండగా నిలవాలి.తెలంగాణ ప్రెసిడెంట్ గా నా ముఖ్య లక్ష్యం ఒకటి ఉంది. మన రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి, ప్రతి మూలకు మన సంస్థ సేవలను తీసుకెళ్లాలి. ఎక్కడ అన్యాయం జరిగినా, అక్కడ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ బోర్డు వాయిస్ వినిపించాలి.అలాగే భవిష్యత్తులో ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేలా సంస్థను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు.అలాగే, హైదరాబాద్లో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి నెల హైదరాబాద్లో జిల్లా ఇన్చార్జ్లు బోర్డు సభ్యులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశానికి హాజరైన ప్రతి సభ్యుడిని పేరుపేరునా పలకరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఇన్చార్జ్ ఎవుసం గంగాధర్, రాష్ట్ర కన్వీనర్ ఎం.డి. నజీర్ అహ్మద్, స్టేట్ అబ్జర్వర్ ఎన్. వాసుదేవ్ సింగ్, పబ్లిక్ సేఫ్టీ ఆఫీసర్ మహ్మద్ అమీర్ అలీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జ్ లాకావత్ కిరణ్, వరంగల్ జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ కారంగుల సురేష్ బాబు, నేషనల్ బోర్డ్ మెంబర్ శ్రీనివాసరావు, పబ్లిక్ సేఫ్టీ ఆఫీసర్ తోట అరవింద్, కోలా రామకృష్ణ, చిలు వేరి మురళీకృష్ణ,మధుకర్తో పాటు రాష్ట్రంలోని జిల్లాలసభ్యులు పాల్గొన్నారు.

## సాగర్ల సత్తయ్యకు ఉత్తమ కథా పురస్కారం

**నల్లగొండ, జులై 26 మేజర్ న్యూస్:**



అనంత సాహిత్య సంస్కృతిక వేదిక వికారాబాద్ వారు నిర్వహించిన ఠాకూర్ లక్ష్మీ బాయి శంకర్ సింగ్ రాష్ట్రస్థాయి కథల పోటీలో నకిరేకల్ మండలం తాటికల్లు ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ సాగర్ల సత్తయ్య రాసిన రక్త బంధం అనే కథకు ఉత్తమ కథ పురస్కారాన్ని అందుకున్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని మాతా పితరుల సేవాసదనములో జరిగిన దాశరథి సినారె జయంతి వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ బహుమతి అందుకు న్నారు. ఈ సందర్భంగా సత్తయ్యను రెండు వేల రూపాయల నగదు శాలువా ప్రశంసా పత్రంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనంత సాహిత్య సంస్కృతిక వేదిక వ్యవస్థాపకులు దోరవేటి,తుల్జారాం సింగ్ ఠా కూర్, బీపీ నరసింహులు గుప్తా, గంటా మనోహర్ రెడ్డి, తలారి ఆశీర్వా దం, కమలేష్, మహమ్మద్ షరీఫ్, వడిచర్ల సత్యం కడియాల మధుసూదన రావు, జానకి రామారావు, కొల్లా భాస్కరరావు పాల్గొన్నారు